మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 4 నవంబరు 2024 పేజీలు 8

# అవినీతికి పాల్పడిన వారిని వదిలిపెట్టను

**- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.**

- జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధికి 400 కోట్ల నిధులు తెచ్చాను
- ట్రైబల్ వెల్ఫేర్ కు 200 కోట్లు
- నవాబుపేట్ రోడ్లకు 25 కోట్లు.
- కొల్లూరుకు132 కెవి సబ్ స్టేషన్
- లోకిరేవు,యన్మన్ గండ్లలలోమినీ ట్యాంక్ బండ్.



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి నిన్న ఆదివారం నవాబుపేట్ మండలంలోనీ త్యాక్యా తండాలో ఆంజనేయ స్వామి గుడి భూమి పూజ కార్యక్రమంలో,రుద్రారం గ్రామంలో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో,కొల్లూరు గ్రామంలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవాబుపేట్ మండలంలో దాదాపు 18గ్రామపంచాయతీలో బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు విషయంలో చాలా అవినీతి జరిగిందని దీనిపైన విచారణ కొనసాగుతుందని,అవినీతికి పాల్పడిన ఏ అధికారిని వదిలిపెట్టనని,వారిని జైలుకు పంపిస్తానని,నేను అధికారంలోకి వచ్చిన తర్వాత జడ్చర్ల నియోజకవర్గానికి,నవాబుపేట్ మండలంలోని రోడ్లకు 25 కోట్లు,కొల్లూరు కు 132 కెవి సబ్ స్టేషన్,7ఎకరాలలో మినీ స్టేడియం,32 కెవి సబ్ స్టేషన్లు9,పర్వతాపూర్ మైసమ్మ దేవాలయానికి 5ఎకరాలు భూమి,50 కోట్లతో చెక్ డ్యామ్స్,200 కోట్లు ట్రైబల్ వెల్ఫేర్ కు,దాదాపు 400 కోట్లు మన నియోజకవర్గానికి తెచ్చానన్నారు, బాలనగర్ ను మున్సిపాలిటీగా మార్చడానికి,నవాబుపేట మండలంలోని లోకిరేవు,యన్మన్ గండ్లలలో చెరువులపై మినీ ట్యాంక్ బండ్ నిర్మిస్తామన్నారు.నేను అన్ని పార్టీల వారికి పనిచేస్తానన్నారు, జడ్చర్ల నియోజకవర్గం లోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తానన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నీరటి రామచంద్రయ్య,యన్మన్ గండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మాడేమోని నరసింహులు,డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి,కొల్లూరు వాసు యాదవ్,దేపల్లె వెంకటేష్ గౌడ్,భూపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ హరిలింగం,వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,నీల్య నాయక్,గురుకుంట ప్రతాప్,లక్ష్మయ్య,కొల్లూర్ ఖాజా,కాకర్ల పహాడ్ మైనుద్దీన్,కొండల్,గోపాల్ నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకటేష్ యాదవ్,కుమార్,కృష్ణయ్య గౌడ్, భాస్కర్ నాయక్,సంతోష్ నాయక్, మంగ్య నాయక్,మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఉత్సాహ భరితంగా సాగిన పోలీస్ మీడియా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

- విన్నర్ గా పోలీస్ టీం
- బిక్రీడలు మానసిక శారీరక ఒత్తిడి తగ్గిస్తాయి
- బిఎస్పి యోగేష్ గౌతం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లోఆదివారం ఉదయం పోలీసులు వర్సెస్ జర్నలిస్టుల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఉత్సాహభరితంగా ఉత్కంఠగా సాగింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ డి పి ఆర్ ఓ రషీద్ ముఖ్య అతితులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని అనంతరం టాస్ వేశారు. మీడియా టీమ్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసింది. మ్యాచ్ చివర్లో ఎస్పీ బౌలింగ్ చేయాగా డి పి ఆర్ ఓ రషీద్ బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మీడియా టీమ్ మొత్తం 16 ఓవర్ల లో 97 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ దిగిన పోలీస్ టీమ్ ఎస్పీ , అడిషనల్ ఎస్పీ రియాజ్, డీఎస్పీలు లింగయ్య బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరచారు, మ్యాచ్ మొత్తం హెూరా హెూరీగా కొనసాగి చివరి వరకు ఉత్కంఠంగా సాగి పోలీసు టీమ్ 15 ఓవర్లలో 98 పరుగులు చేసి విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఎస్పీ రెండు టీంలను అభినందించి ముందుగా రన్నర్స్ మీడియా టీమ్ కి బహుమతి అందిజేశారు అనంతరం పోలీస్ టీమ్ కి విన్నర్స్ బహుమతి అందించారు. ఈ మ్యాచ్లో మొత్తం 41 రన్స్ చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన కృష్ణ ఎస్సై ఎస్ ఎం.నవీద్ కి మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డును ఎస్పి అడిషనల్ ఎస్పీ అందజేశారు.ఈ సందర్భంగాజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతు రెండు జట్లనుఅభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం పని ఒత్తిడిలో ఉండే పోలీసులకు, జర్నలిస్టులకు క్రీడలతో ఆట విడుపు, ఆనందం, సంఘటిత భావం, సాధించాలనే పట్టుదల ఇలా చాలా సమకూర్తాయని, క్రీడలతో మానసిక వత్తిడి తగ్గి ఉత్సాహం ఇస్తాయని తెలిపారు. నారాయణపేట జిల్లా అభివృద్ధి కోసం మీడియా, పోలీస్ శాఖ సమన్వయంతో పని చేయాలని జర్నలిస్టులకు పూర్తి సహకారం అందిస్తామని ఎస్పీ అన్నారు. ప్రజలకు పోలీసులకు మధ్య వారధిగా మీడియా వ్యవస్థ పని చేయాలని అన్నారు. క్రికెట్ మ్యాచ్ ఆడడానికి, వీక్షించడానికి వచ్చిన మీడియా మిత్రులందరికీ ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ. నరసింహ, సీఐ రామ్ లాల్, ఎస్ఐ లు, టి యు దబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, రఘు, అంబదాస్, సురేష్, శ్రీధర్, ప్రింట్ అండ్ ఆర్. నర్సింహ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలు

**- ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**



**మక్తల్ మేజర్ న్యూస్ :** నారాయణపేట్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో ఈనెల 4 నుండి 6 వరకు జనగామ జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్రస్థాయి రోడ్ స్పీడ్ 20 కిలోమీటర్ల సైకలింగ్ పోటీలలో జిల్లా నుండి 48 మంది బాలబాలికలు పాల్గొనుటకు వెళుతున్న తరంలో సైకిలింగ్ బాలబాలికలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి క్రీడాకారులకు క్రీడా దుస్తులను, హెల్మెట్స్ ను ఆదివారం స్టేడియం గ్రౌండ్లో అందజేసి, వారిని అభినందిస్తూ, మక్తల్ లో వందల మంది క్రీడాకారులను వివిధ క్రీడలలో తయారు చేస్తూ సొంత ఖర్చులతో క్రీడా దుస్తులను, అందిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న రిటైర్మెంట్ అయిన తర్వాత కూడా క్రీడలకు సేవలందిస్తున్న బి.గోపాలమును అభినందిస్తూ, రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో రాణించి గెలుపొందాలని క్రీడాకారులను ఆశీర్వదిస్తూ ,మునుముందు క్రీడలకు ,క్రీడాకారులకు ఏ విధమైన అవసరం ఉన్న పూర్తి సహకారం అందిస్తానని మాట ఇస్తూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో పై చదువుల కొరకు ,ఉద్యోగాల కొరకు సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వము నూతన క్రీడా పాలసీని తెచ్చి, హైదరాబాద్ లో క్రీడా యూనివర్సిటీని స్థాపించి, గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి వారికి అవసరమైన తర్ఫేదిచ్చి, మెరుగైన శిక్షణతో క్రీడాకారులను తయారుచేసి, రాబోవు ఆసియా క్రీడలకు, ఒలంపిక్ క్రీడలకు సిద్ధం చేయడానికి ప్రభుత్వము కంకణము కట్టుకున్నదని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలియజేశారు . అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో సైక్లింగ్ క్రీడాకారులు ప్రజల్లో అవగాహన కల్పించుటకు, పురవీధుల గుండా సైక్లింగ్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి లలితమ్మ ,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, కోళ్ల వెంకటేష్, పీడీలు పీఈటీలు మీనా కుమారి, జిల్లా కోశాధికారి బి.రూప, సౌమ్య, స్వరూప ,రేణుక ,దామోదర్, రమేష్ ,కాంగ్రెస్ నాయకులు దండు రాము, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేట బస్టాండ్ నుండి శ్రీశైలానికి బస్సు ప్రారంభం

- డీలక్స్ బస్సు లో మహిళా ఉచిత బస్సు పథకం వర్తించదు.
- డిపో మేనేజర్ లావణ్య




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేట బస్టాండ్ నుండి ప్రతి రోజు శ్రీశైల పుణ్య క్షేత్రమనకు బస్సు సౌకర్యాన్ని ఆదివారం రోజు మున్సిపాల్ చైర్ పర్సన్ గందె అనసూయ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామాపురం శివారెడ్డి , బస్ డిపో మేనేజర్ లావణ్య కలిసి జెండా ఊపి ప్రారంభించినారు. ప్రతి ఉదయం 8:20 నిమిషాలకు నుండి బయలుదేరి శ్రీశైలంనకు మధ్యాహ్నం 3:00 గంటలకు చేరుతుంది. తిరిగి అక్కడి నుండి నారాయణపేట కు ప్రతి రోజు మధ్యాహ్నం 3:30 నిమిషాలకు బయలు దేరుతుంది. శ్రీశైలంనకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. పరిసరాల ప్రాంత భక్తులకు, ప్రయాణికులకు కార్తీక మాసం సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశం మేరకు ప్రారంభించడం జరిగిందని ఈ డిలక్స్ బస్సును విజయవంతం చేసి నిరంతరం ప్రతి రోజు నడుపుటకు అవకాశం కల్పించాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచితంగా అందిస్తున్నా ఉచిత బస్సు పథకం ఈ డిలక్స్ బస్సుకు వర్తించదని ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు ,కౌన్సిలర్ సలీం, మార్కెట్ డైరెక్టర్ శరణప్ప గారు, గందె చంద్రకాంత్ , చిట్టెం మాధవరెడ్డి , జి. రఘువీర్ యాదవ్ మాజీ కౌన్సిలర్ మారుతి, ధన్వాడ వి.వెంకట్రాములు ,కార్తీక్ , నూకల్ శ్రీనివాస్ రెడ్డి , ఆర్టీసి సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## జిల్లా కార్యాలయంలో వినియోగదారుల సదస్సు నిర్వహించిన విద్యుత్ శాఖ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** విద్యుత్ జిల్లా కార్యాలయం నందు విద్యుత్ వినియోగదారుల సదస్సు అధివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ ఆధ్వర్యంలో నారాయణపేట దామరగిద్ద మద్దూర్ వివిధ గ్రామాలకు సంబంధించిన విద్యుత్ దరఖాస్తులను విద్యుత్ ఎస్సీ సంజీవ రెడ్డికి వివిధ రైతుల సమస్యలు లూజ్ లైన్లో కర్రలపై విద్యుత్తు స్తంభాలన్న వాటి స్థానంలో సిమెంటు స్తంభాలు ఇవ్వాలనీ ఏపీ స్విచ్లు పై దాదాపు 35 ఫిర్యాదులు వ్రాతపూర్వకంగా ఇవ్వడం ఇవ్వడం. ఇట్టి కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు రైతు సంఘం నాయకులు జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి సమక్షంలో జిల్లా ఉపాధ్యక్షులు శాసమల బాలప్ప జిల్లా సహాయ కార్యదర్శి ప్రభువు మిస్కిన్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ దామరగిద్ద మండల అధ్యక్షులు మల్లికార్జున్ నారాయణపేట పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప ఉపాధ్యక్షులు గొడుగు లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు టంగు విశ్వనాథ్ రెడ్డి బుర్ర బసప్ప గత గ్రామ అధ్యక్షులు బి నర్సప్ప తదితరులు పాల్గొని తమ యొక్క సమస్యని దృష్టి సాధించారు.

## గాంధీ జీ మార్గాన్ని అనుసరించాలి...

**- సత్యశోధన పాదయాత్ర ద్వారా ప్రజల్లో అవగాహన.**

**- యువత ను సన్మార్గము వైపు నడిపించాల్సిన బాధ్యత తీసుకోవాలి..**

**- విశ్రాంత ఉమ్మడి జిల్లా విద్యాధికారి శివార్చక విజయకుమార్...**



**కోస్గి మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు పయనిస్తూ,యువతను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉమ్మడి జిల్లా విద్యాధికారి శివార్చక విజయకుమార్ అన్నారు.ఆదివారం సత్యశోధన పాదయాత్రలో భాగంగా కోస్గి మండల కేంద్రానికి చేరుకొని మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున అలంపూర్ లోని జోగులంబా ఆలయం నుండి ప్రారంభమై నేటికి 33 రోజులు అయ్యిందని అన్నారు.సత్యశోధన పాదయాత్ర ద్వారా ప్రజల్లో మహాత్ముడి ఆశయాలను తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు.ప్రస్తుత సమాజంలో అనేక మంది యువత డ్రగ్స్,గంజాయి,మత్తుపదార్థాలకు అలవాటు పెడదారి పడుతున్నారని,విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందని అన్నారు. వారిని కట్టడి చేయాల్సిన బాధ్యత సమాజంపై ఉందని గుర్తుచేశారు.అదే విధంగా సేంద్రీయ వ్యవసాయాన్ని ఆచరిస్తూ,చేనేత వస్త్రాలను ఆదరిస్తేనే దేశీయ వస్తువులకు ఆదరణ పెరుగుతుందని అన్నారు.సమసమాజ నిర్మాణం కోసం విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించాలని అన్నారు.ప్రకృతి ,పర్యావరణం,జీవవైవిద్యాన్ని కాపాడితేనే రాబోవు తరం మనుగడ సాధ్యపడుతుందని అన్నారు.సత్యం,అహింస పునదులుగా సత్యశోధన పాదయాత్ర సాగుతుందని తెలిపారు.ఈసందర్భంగా కోస్గి కి చేరుకున్న సత్యశోధన పాదయాత్ర బృందానికి కోస్గి ఆర్యవైశ్య మహాసభ నాయకులు ఘనంగా స్వాగతం పలికి పాదయాత్రకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు కందూర్ శ్రీనివాస్,వినోజ్,కిషోర్, చల్లా చందు,బీచ చంద్రప్రకాశ్,చల్లా శ్రావణ్, చల్లా సూర్యనారాయణ,బీచ నాగేశ్వర్ రావు,బీచ నరేందర్,బీచ సుభాష్,కటకం కృష్ణయ్య,కందూర్ శ్రీను,పోలేపల్లి వెంకటేశం,విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం

**గండీడ్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ నుండి చించోలి 167 జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతుండడంతో నంచర్ల గేట్ చౌరస్తా దగ్గర మిషన్ భగీరథ పైపు లైన్ షిఫ్టింగ్ పనులు చేపడుతున్నందువలన సోమవారం మధ్యాహ్నం నుండి మంగళవారం మధ్యాహ్నం వరకు గండీడ్ మండల పరిధిలోని 33 గ్రామాలకు, మహమ్మదాబాద్ మండల పరిధిలోని 5 గ్రామాలకు మిషన్ భగీరథ నీటి సరఫరకు అంతరాయం ఏర్పడనున్నదని ఆయా గ్రామ ప్రజలు సహకరించాలని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చలమారెడ్డి తెలిపారు.

# మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**- యాదగిరి(ఎ ఐ పి కె ఎస్)జిల్లా ప్రధాన కార్యదర్శి**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన పంటలన్నిటికీ మద్దతు ధర తోపాటు బోనస్ ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎ ఐ పి కె ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 25 నుండి నవంబర్ 5 వరకు జరిగే రైతు ఆందోళనలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో కొల్లంపల్లి, బోయిన్పల్లి, చిన్న జట్రం గ్రామాలలో కరపత్రాల పంపిణీతో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ రైతు పంటలన్నిటికీ స్వామినాథన్ సిఫారసుల ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రతిపాదికన మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వమే విస్తృతంగా కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరి సన్నారకానికి మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం సరికాదు అన్ని పంటలకు బోనస్ ఇవాలి అన్నారు. ఖరీఫ్ సీజన్ కి సంబంధించిన "రైతు భరోసా"ను ఎగ్గొట్టకుండా ఖరీఫ్, రబీ 2 పంటలకు 15వేల రూపాయల పెట్టుబడి సాయం వెంటనే రైతు ఖాతాలలో జమ చేయాలన్నారు. రుణమాఫీ సంబంధించి జిల్లాలో 99,837 మంది రైతులకు గాను 59839 మంది రైతులకు మాత్రమే మాఫీ జరిగింది మిగతా దాదాపు 40 వేల మంది రైతులకు మాఫీ చేయలి. అధిక వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతు పంటలు నష్టపోయిన ప్రభుత్వం పంటల బీమా చూసే ఎత్తలేదు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా రైతులను వంచించడం తగదన్నారు ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలకు వ్యతిరేకంగా పోరాడి మన సమస్యలు మనం పరిష్కరించుకొనుటకు నవంబర్ 4న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మండల అధ్యక్షులు బి నారాయణ, టీ యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన్పల్లి రాము, రైతు సంఘం మండల నాయకులు వెంకటయ్య, మొగులప్ప, కార్తీక్ తదితర రైతులు పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా సహస్ర గలార్చన కు తరలిన భక్తులు




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పాలమూరు లో నిర్వహించిన హనుమాన్ చాలీసా సహస్ర గళార్చనకు నారాయణపేట నుంచి హనుమాన్ భక్తులు పెద్దఎత్తున తరలి వెళ్లారు.ఆదివారం పాలమూరు పట్టణంలోనీ అమిస్తాపూర్ రోడ్ వాసవి కళ్యాణ మండపంలో స్వరలహరి కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా సహస్ర గళార్చన నిర్వహించారు.కార్యక్రమానికి నారాయణపేట నుండి దాదాపు 100 మంది హనుమాన్ భక్తులు నగర ఉత్సవ సమితి సభ్యుల ఆధ్వర్యంలో బయలుదేరి ఉదయం 10 గంటలనుండి ఒకటి గంటల వరకు జరిగిన హనుమాన్ చాలీసా పారాయణం లో గలములో గలం కలిపి పాల్గొన్నారు. కార్యక్రమంలో సరలహరి కల్చరల్ అకాడమీ గౌరవ అధ్యక్షులు, కార్యక్రమ నిర్వాహకులైన భాగన్న గౌడ్ నారాయణపేట నుండి పాల్గొన్న వారికి ప్రశంస పత్రం ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మాజీ అధ్యక్షులు మీలగిరిరావు, మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, ఆర్ఎస్ఎస్ నాయకులుదూస సీతారాములు, జుట్టు శ్రీనివాసులు, నరేష్ కాంజి, కందికొండ రఘువీర్, కోన సత్యనారాయణ, ఉత్సవ సమితి నాయకులు మురళి నారాయణ బట్టర్ ఎలేది మధు, ఎలక్ట్రీషియన్ రాజు పాలిటెక్నిక్ లెక్చరర్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రంలో జరిగిన ఈ చరిత్రత్మక ఆధ్యాత్మిక హనుమాన్ చాలీసా సహస్ర గళార్చన కార్యక్రమంలో నారాయణపేట లోని వందమంది సద్భక్తులతో సహా దాదాపు 2000 మంది హనుమాన్ భక్తులు హనుమాన్ చాలీసా పారాయణాన్ని చాలా భక్తి పరవశంతో కొనసాగించి చిట్టా చివరికి భజన మండలి ఆధ్వర్యంలో బజన కార్యక్రమంతో పూర్తి చేశారు.

# అబద్ధాల్లోనే ఆరు గ్యారెంటీల అమలు

**- రైతు భరోసా, రుణమాఫీ లో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం**

**- సీఎం రేవంత్ రెడ్డి పై ఎంపి డికె అరుణ ఫైర్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతకాక అబద్దాలతో అమలు చేస్తున్నాడని పాలమూరు ఎంపి డి కే.అరుణ ఒక ప్రకటనలో మండిపడ్డారురేవంత్ రెడ్డి ట్వీట్ పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ పుట్టిన రోజే అన్ని హామీలు అమలు చేస్తాం అని ప్రకటించి ఏడాది కావస్తున్నా ఇంతవరకు ఏ ఒక్క హామీ పూర్తిగా అమలు చేయలేదనీ విమర్శించారు.ఇప్పటికీ ఒక్క ఇల్లు మొదల పెట్టలేదనీ కేంద్రం నిధులు లేకుండా వీళ్ళు ఇళ్లు కడతారానీ ప్రశ్నించారు.నేటికీ రైతు రుణమాఫీ సగం మందికి కాలేదనీ కానీ సిగ్గులేకుండా సి ఎం అబద్ధాలు చెప్తున్నారనీ మండిపడ్డారు.పక్క రాష్ట్రం కర్నాటకలో ఉప ముఖ్య మంత్రి డికె శివకుమార్ ఫ్రీ బస్ ఎత్తేస్తాం అంటున్నారనీ అన్నారు.రాష్ట్రంలోగ్రామాలకు బస్సులు బంద్ చేసి ఫ్రీ బస్ అంటున్నారనీ విమర్శించారు.అన్ని అమలు చేస్తున్నాం అనడానికి సీఎం రేవంత్ కు సిగ్గు ఉండాలనీ ఎద్దేవా చేశారు.ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల వైఫల్యాలు ఎత్తి చూపారనీ అన్నారు.500 రూపాయలకే సిలిండర్ అంటున్నారని అందులో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ 375 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఎంత అని ప్రశ్నించారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్ లు అన్ని కేంద్రానివే కదా అని ప్రశ్నించారు.ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను భ్రమలో ఉంచుతున్నారనీ అన్నారు.కానీ ప్రజలు మేల్కొన్నారు . అన్ని అర్ధం చేసుకుంటారనీ తెలిపారు.రైతు భరోసా ఉసు లేదన్నారు. కౌలు రైతులకు , కూలీలకు సాయం దిక్కు లేదనీ అన్నారు.కాలేజీ చదివే అమ్మాయిలకు స్కూటీ లు ఎటు పాయేనని ప్రశ్నించారు. 11 నెలలో 50 వేల ఉద్యోగాల భర్తీ మాట పెద్ద బోగస్ అని విమర్శించారు.10 లక్షల రూపాయల వైద్యం ఈ పది నెలల్లో ఎంతమందికి, ఎక్కడెక్కడ చేయించారో బయట పెట్టాలని డిమాండ్ చేశారు.చెప్పిన మాట నిలబెట్టు కోకుండాదబాయించాలని చూస్తున్నారనీ అన్నారు.కొత్తగా ఒక ఫించను దరఖాస్తు కూడా తీసుకోలేదనీ కొత్త వితంతు ఫించన్లు రాక మహిళలు ఇబ్బందులు పడుతున్నారనీ విమర్శించారు.ఇకనైనా అబద్ధాలు మాని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## యువ ఉపాధ్యాయుడు అఖిల్ ను సన్మానించిన గ్రామ పెద్దలు



**నారాయణ పేటజిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన బహుజన ముద్దు బిడ్డ యువకుడు అఖిల్ గత నెలలో ప్రకటించినా ఉపాద్యాయ పలితల్లో ఎస్ ఏ సోషల్ స్టడీస్ లో ర్యాంకు సాధించి కృష్ణా మండలంలోని హిందూపూర్ పాఠశాల హెచ్ ఎం గా భాధ్యతలు తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాజీ ఎంపిపీ బక్క నర్సప్ప మాజీ జెడ్పీటీసీ రవీందర్ అనందు బాబు తో పాటు గ్రామస్తులు యువ ఉపాధ్యాయుని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ రాబోయే యువత అఖిల్ నీ ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదించాలన్నారు.

## నేడు వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కందెన్ పల్లి,ఆశన్ పల్లి గ్రామాలలో మహిళా సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు సోమవారం ప్రారంభం అవుతాయని మండల ఐకేపీ ఏ పీ ఓ నర్సింహా ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ఆయా గ్రామాల నాయకులు పాల్గొనాలన్నారు.

## మత్స్య శాఖ గ్రామ అధ్యక్షుడు కి జన్మదిన శుభాకంక్షలు తెలిపిన ప్రముఖులు



**నారాయణ పేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు కొత్తపల్లి పల్లి మండల పరిధిలోని నిడిజింత గ్రామానికి చెందిన యువనాయకుడు విజయ్ మత్స్యశాఖ గ్రామ అధ్యకుడు సూర్య మద్దూరు మండల రిపోర్టర్ అదేవిదంగా సిఎం రేవంత్ రెడ్డి వీరాభిమాని జన్మదిన సందర్భంగా నారాయణ పేట జిల్లా కేంద్రంలో పటేల్ శీను 13 వర్డు కౌన్సిలర్ వెంకట్రాములు నర్సింహ పేట ల్యాబ్ టెక్నీషియన్ అధ్యక్షుడు నర్సింహ మేస్త్రి గంగు టిప్పర్ యునియన్ ప్రసిడెంట్ భగవంతు భాను ప్రకాష్ మద్దూరు కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు గుళ్ళ రవికుమార్ సాయిలు తదితరులు కేక్ కట్ చేసి పూలమాలలు తో ఘనంగా సత్కరించారు.

## యువ కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన శివ రాజ్ అనే కార్యకర్త గుండెపోటుతో మృతి చెందడంతో ఆదివారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ . సదాశివరెడ్డి ఆకుతుంబాన్ని పరామర్శించారు.మి కుటుంబానికి ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకుడు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను సర్వనాశనం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి





**మక్తల్ మేజర్ న్యూస్ :** సీపీఎం పార్టీ ద్వితీయ జిల్లా మహాసభలు పట్టణ కేంద్రంలో ఆదివారం రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో ప్రధాన వీధిలాగుండా ఎర్ర కవాతు చేస్తు మహాసభ ప్రాంగనముకు చేరుకుంది.సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హాజరై ఈ సందర్భంగా ప్రసంగించారు.సీపీఎం పార్టీ గొప్ప ఆశయం కల్గిన పార్టీ. ప్రపంచంలో కమ్యూనిస్టుల శక్తి పెరుగుతున్నది. కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యలకు నిజమైన పరిష్కారం చేస్తుంది.పేదలకు ఇల్లు ఇల్లా స్థలాలు ,సాగు భూముల కోసం పోరాటం సీపీఎం పార్టీ మోడీ అధికారం లోకి రాక ముందు నిత్యావసర ధరలు తగ్గిస్తాం అని చెప్పి గద్దె నెక్కారు.తీర దొరల సేవలో మునిగితెలుతున్న వైనం మనం చూస్తున్నాం. మోడీ విధానంతో దేశం సర్వనాశనం అవుతోంది. మోడీ దేశ సంపదను సంపన్నులకు అమ్మేస్తున్నారు,మతో న్మాద రాజకీయాలతో దేశంలో విద్వేషమును పెంచుతున్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అంటున్నరు మరి నూటికి 90 శాతం చాలిచాలని ఆదాయంతో ఇబ్బందులు పడుతున్నారు. సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడబీకారు.రైతు కూలీలకు నష్టం కలిగించే బీజేపీ విధానాలు వెనుక పంపాలి కేంద్రంలో పార్టీలు జెండాలు వేరుగా ఉన్నప్పటికీ వారి విధానాలన్నీ సంపన్నులకు బడ పారిశ్రామిక వేత్తలకు మేలు చేస్తాయి రైతు రుణమాఫీ రైతుందరికి వర్తింప చేయాలి.రైతు భరోసా ఇవ్వక రైతులు పంటపెట్టుబడికి అప్పులు చేస్తున్నారు.ఇందిరమ్మ ఇల్లు అర్హులకు ఇవ్వాలి.అలా కాదు అంటే 6 గ్యారంటీల అమలకు సిపిఎం పార్టీ ఉద్యమిస్తుంది.ప్రభుత్వంను నిలదీస్తాం,ప్రజల తరఫున నిలబడుతాం.ఎర్రజెండా నాయకత్వంలో లక్ష మంది ఇల్లా స్థలాల కోసం గుడ్సెలు వేసి పోరాడుతున్నామన్నార.సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ మట్లాడుతూ... భారత్ మాలలో భూములు కొల్పుతున్న బాధితులకు కేంద్రం బీజేపీ ప్రభుత్వం న్యాయం చేయడం లేదని.రైతులను రుణ విముక్తి చేయాలని అందుకే కేరళ కమ్మునిస్టు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు అమలు చేయడం లేదు అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణ మాఫిలో సగం మంది రైతులకు మాఫీ చేయ కుండ మోసం చేసే ప్రయత్నం చేస్తుందని మన మఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాని వేస్లీ, సిపిఎం రాష్ట్ర నేతలు భూపాల్, ఆర్ వెంకట్రాములు మట్లాడారు.కార్మిక,కూలీలకు నష్టం కల్గించే విధానాలు అమలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్నాయని అన్నారు. పవన నిర్మాణ కార్మిక హమాలీల సమస్యలపై పోరాడిది ఎర్రజెండా మాత్రమే అని వెంకట్రాంరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ పుంజనూరు ఆంజనేయులు,బండ మీది బాల్ రామ్,.అంజిలయ్య గౌడ్, గోవిందరాజు ,జోషి,బాలప్ప శివకుమార్, బాల్ రామ్, దస్తప్ప, నరహరి, మహ్మద్ ఆలీ,మహేష్ కుమార్ గౌడ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 8, 9 తేదీ లో సిపిఎం జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని పోస్టర్ విడుదల




**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈనెల 8 9 తేదీల్లో సిపిఎం జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు తెలిపారు. ఆదివారం సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా 20వ మహాసభల గోడపత్రికను సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు ఆర్ రామ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, బి చంద్రకాంత్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏ రాములు మాట్లాడుతూ జిల్లాలో సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. మహాసభల్లో గత కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. పారిశ్రామిక, వలస కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు,వృత్తి దారులు, పేదలు ఎదుర్కొ%శీ%టున్న సమస్యలను చర్చించనున్నమన్నారు. కరివెన,ఉదండాపూర్ ప్రాజెక్ట్ ల పూర్తికై పోరాటాలు చేపడుతామన్నారు. ఈ నెల 8 న జరిగే బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు హాజరు కావాలని కోరారు. మొదటి రోజు జరిగే బహిరంగ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్, జాన్ వెస్లీ ,జయలక్ష్మి, ఆర్ వెంకట్ రాములు హాజరుకానున్నారని తెలిపారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రాజ్ కుమార్ ఈశ్వర్, ఆంజనేయులు, రమేష్, భాస్కర్ పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యలపై అవగాహన సదస్సు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని విద్యుత్ సబ్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో విద్యుత్ అధికారులు ఏడీఈ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం విద్యుత్ వినియోగదారుల సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా భారత్ కిసాన్ సంఘ్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు కావలి వెంకటేష్, మక్తల్ మండల అధ్యక్షులు కర్ని శ్రీనివాసులు, మండల కార్యదర్శి పాండు, రైతులు కర్రెమ్ లింగప్ప, ఎల్లమ్మ కుంట మక్తల్ గృహ విద్యుత్ వినియోగదారులు పాల్గొని ఎల్లమ్మ కుంట చర్చి వెనకాల కాలనీలో ఒక స్తంభం ఏర్పాటు చేసి త్రీఫేస్ లైను ఇవ్వాలని, ఖానాపూర్ రోడ్ లో ఏబి స్విచ్ రిపేరు చేసి నాలుగు స్తంభాల లైను చాలా క్రిందికి వేలాడుతున్నందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటిని సరి చేయాలని, అలాగే లింగంపల్లికి సంబంధిత వినియోగదారులు కోతలు లేని విద్యుత్ నిరంతరం అందించాలని కోరారు. ఈ సమస్యలన్నింటిని పరిశీలించి పరిష్కరిస్తామని విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ సదస్సులో మక్తల్ విద్యుత్ సబ్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయ పరిధిలోని కృష్ణ, మాగనూర్, మక్తల్ ఏఈలు ధర్మతేజ, గంగాధర్, రామకృష్ణ ఎల్ఐ రాఘవేంద్ర, ఎస్ఎల్ఐ లక్ష్మప్ప, లైన్ మెన్లు లక్ష్మణ్, మల్లేష్ గౌడ్, జేఎల్ఎంలు సిద్దు, రంగప్ప, ఆంజనేయులు, రవీందర్ రెడ్డిలు. ఆర్టిజన్లు కర్రెమ్ ఆంజనేయులు, రమేష్ లు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రజా పాలన కాదు పోలీస్ పాలన నడుస్తుంది

### - తెలంగాణ ఉద్యమ నాయకుడు రుద్రసముద్రం రామలింగం




**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా ప్రజా పాలన కాదు పోలీసు పాలన నడుస్తుందని ఉమ్మడి పాలమూరు జిల్లా తెలంగాణ ఉద్యమ నాయకుడు రుద్రసముద్రం రామలింగం అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్ లో వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో ముప్పై యాక్ట్ అమలు చేయడంపై ఆయన రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహ వ్యక్తం చేశారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా పరిపాలన జరిగినప్పుడు ఏ సమయంలో కూడా ఇలాంటి ముప్పై యాక్ట్ చర్యలు ఎ ముఖ్యమంత్రి అమలు చేయలేదని ఆయన గుర్తు చేశారు. యువత ప్రశ్నిస్తే దాడులు చేయడం అనవసరమైన కేసుల్లో ఇరికించి వారిని భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి సమందేశం అని,మేధావులతో జతకట్టలేనంత అద్భుతమైన మేధస్సు కలిగిన కేసీఆర్ ని ఢీకొనే సత్తా రేవంత్ రెడ్డికి లేదని ఐటి రంగంను దేశంలో తెలంగాణ అగ్ర భాగాన నిలిపిన విజ్ఞాన సూర్యుడు కేటీఆర్ అని అభివృద్ధిలో కేటీఆర్ తో పోల్చుకుంటే రేవంత్ రెడ్డి ఎంత అని కేటీఆర్ తెలంగాణకు ఒక వజ్రం లాంటి నాయకుడని రాష్ట్రంలో పరిపాలన గాడిన పెట్టాలంటే మరో ఐదేళ్లయిన మీ వల్ల కావడం లేదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ యువ నారాయకుడు అక్షయ్ మహేష్ ఉన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
4 నవంబరు 2024

## కిరణ్ కుమార్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీ ఆర్ ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు హైదరాబాద్ మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్ట్స్ బారాజ్యుషణ్ మాజీ ఘట్టమనేని కిరణ్ కుమార్ రావు జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు వనపర్తి బీ ఆర్ ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్.. హైదరాబాద్ గచ్చిబౌలి సంధ్యా కన్వెన్షన్ లో రాష్ట్ర అడ్వకేట్స్ అసోసియేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జి కిరణ్ కుమార్ రావు 50వ గోల్డెన్ జూబ్లీ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంల అనేకమంది ప్రముఖులు పాల్గొని కిరణ్ కుమార్రావును ఘనంగా సన్మానించి 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ జన్మదిన వేడుకలు సందర్భంగా ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రముఖులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పినతండ్రి బాలకిషన్ రావ్ అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్వర్లు జనకో మాజీ చైర్మన్ రంగారావుగారు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ఉబేదుల్లా కొత్వాల్ కిరణ్ కుమార్ స్నేహితులు వనపర్తి జిల్లా మాల్య మున్సిపల్ వైస్ చైర్మన్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ డాక్టర్ సిద్ధి రామేశ్వర్ రవీందర్ రెడ్డి సతీష్ రెడ్డి లక్ష్మారెడ్డి బ్రహ్మం కొండారెడ్డి సత్యం ఎల్లన్న వంశీవరెడ్డి జితేందర్ రెడ్డ తోట శ్రీనివాస్ రెడ్డి సోం భూపాల్ రెడ్డి రాష్ట్రంలోని ప్రముఖ న్యాయవాదులు రవీందర్రావు బాలకిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో నేడు బొడ్రాయి ప్రతిష్టాపన వార్షికోత్సవం



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ప్రతిష్టించిన నాభి శిలా (బొడ్రాయి) ప్రథమ వార్షికోత్సవ పూజలను సోమవారం నిర్వహిస్తున్నట్లు నాభి శిలా ప్రతిష్టాపన మహోత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కే వెంకటేశ్వర్ రెడ్డి, తాటికొండ రమేష్ లు తెలిపారు. అమరచింత పట్టణంలో వివిధ వార్డులలో ప్రతిష్టించిన బొడ్రాయి ల దగ్గర వేదబ్రహ్మన పండితుల చే పూజలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని ఝుహంకాళి వీధి శివ చౌడేశ్వరి ఆలయ సమీపంలో ప్రతిష్టించిన నాభి శిలా (బొడ్రాయి) దగ్గర మొదటగా ప్రతిష్టాపన వార్షికోత్సవ పూజలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ పూజలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించాలని కోరారు. ఈరోజు జరిగే బొడ్రాయి ప్రతిష్టాపన వార్షికోత్సవ పూజల సందర్భంగా పట్టణంలో మాంసాహార నిషేధం విధిస్తున్నట్లు ఉత్సవ కమిటీ నాయకులు తెలిపారు.

## విద్యుత్ వినియోగదారుల దినోత్సవము



**అలంపూర్ మేజర్ న్యూస్ :** 03.11.2024 నాడు, ఆదివారం ఉదయం 10:00 గంటల నుంచి అలంపూర్ చౌరస్తా విద్యుత్ ఏడీఈ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారులకు సంబంధించిన "కన్స్యూమర్స్ డే" కార్యక్రమం నిర్వహించడమైనదని ఏ. డి .ఈ. చిన్నమగ్బూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అలంపూర్ సబ్-డివిజన్ కు చెందిన %రాజు%లు, ఇతర అధికారులు మరియు విద్యుత్ సిబ్బంది హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమంలో విద్యుత్ సంబంధిత సమస్యలు ఉన్న బొంకూర్, అమరవాయి మరియు వివిధ గ్రామాల నుంచి వినియోగదారులు ఈ కార్యక్రమానికి హాజరై తమ సంతృప్తిని వ్యక్తం చేస్తూ తమ సమస్యలు కూడా తెలియజేసి ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలన్నారు .అందుకు విద్యుత్ వినియోగదారులందరికి జోగులాంబ గద్వాల జిల్లా విద్యుత్ సంస్థ తరపున తమ కృతజ్ఞతలు తెలియజేయడమైనది అని తెలిపారు.

## బిల్లులు రావాలని చెప్పులు లేకుండా దీక్ష.

**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రం లో ఓ వ్యక్తి బిల్లులు రావాలని చెప్పులు లేకుండా దీక్ష ను చేపట్టారు. ధన్వాడ కు చెందిన అంజయ్య గ్రామం లో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. సిమెంట్ రోడ్లు, అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనులు చేయించాడు. పనులు పూర్తి అయి ఇప్పటికీ 16 నెలలు పూర్తి అయ్యింది బిల్లులు లక్షల్లో రావాలి, బిల్లులు రాకపోవడం అప్పులు పెరిగి పోయాయి, పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతు కార్తీక మాసంలో చెప్పులు లేకుండా దీక్షను చేపట్టారు. బిల్లులు రాక అప్పులు పెరిగి పోతుండటం తో కలత చెంది అంజయ్య చెప్పులు లేకుండా దీక్ష చేపట్టారు. కార్తీక మాసంలో నైన ఆ దేవుడు పెండింగ్ బిల్లులు వచ్చే విధంగా వేడు కుంటు చెప్పులు లేకుండా దీక్ష చేపట్టారు.

## కోటకొండలో పిఎస్ సునంద హాస్పటల్ ఉచిత వైద్య శిబిరం విజయవంతం







**నారాయణపేట మేజర్ న్యూస్:** కోటకొండ గ్రామం పంచాయితీ కార్యాలయం దగ్గర పిఎస్ సునంద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.ఎంపి శెట్టి ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ యొక్క ఉచిత వైద్య శిబిరంలో కోటకొండ చుట్టుపక్కల గ్రామాలైన తిరుమల పూర్,అభంగా పూర్,బండగొండ, భూనేడు,ఇతర తండాల ప్రజలు దాదాపుగా 300 మందికి 3500/- రూపాయల విలువగల బిఎండి పరీక్షను ఉచితంగా నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన పేషంట్లు మా ఆరోగ్యం పట్ల ఇంత శ్రద్ధ తీసుకొని మా ప్రాంతానికి వచ్చి సేవ చేయడం చాలా గొప్ప విషయమని మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎంపీ శెట్టి వారి సతీమణి డా. దీపికా శెట్టి ని అభినందించారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు గత మూడు సంవత్సరాలుగా నారాయణ పేట జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ఈ ప్రాంతపు ప్రజలకు వైద్యాన్ని అందించి అందరికీ వైద్యం పట్ల అవగాహన కల్పించి, ఆరోగ్యంగా వుంచడమే తమ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్, భాజపా ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెంచే శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి బి.రాము, కాశినాథ్,కాంగ్రెస్ నాయకులు ఎద్ల రాజు, ప్రభంజన్ రావ్,యాదగిరి పిఎస్ సునంద మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది మరియు కోటకొండ పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారీ కార్పొరేట్ దోపిడికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

**- సిపిఐ (ఎం. ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణ.**



**అమరచింత, మేజర్ న్యూస్:** దేశంలో పెట్టుబడిదారుల, కార్పొరేట్ వ్యవస్థల దోపిడికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐ(ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఉమ్మడి జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఉమ్మడి జిల్లా నాయకులు వెంకటేష్ అధ్యక్షతన జరిగిన శిక్షణా తరగతులకు రాష్ట్ర నాయకులు కృష్ణ, కే. సూర్యం, సిహెచ్ రామచందర్ లు హాజరై మాట్లాడారు. ప్రపంచంలోని మానవాళి మనుగడ కోసం, స్వేచ్ఛ సమానత్వం కోసం కార్మిక వర్గాలను ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేసిన మార్క్స్, లెనిన్, ఎంగేల్స్, స్టాలిన్, మావో లాంటి అమరుల త్యాగ ఫలితమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుదారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఘన చరిత్ర కమ్యూనిస్టులదే యని కృష్ణ అన్నారు. భారతదేశంలో మతతత్వంతో ప్రజలను మోసం చేస్తూ బిజెపి ప్రభుత్వం నిరంకుశత్వంగా అధికారం చేస్తుందని ఆయన కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి రైతులకు అనేక నష్టదాయకమైన చర్యలను తీసుకున్న కేంద్ర ప్రభుత్వంపై రైతులందరూ ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికులకు, రైతులకు, పేద ప్రజలకు ఇచ్చే సబ్సిడీలను ఎత్తివేసి కార్పొరేట్ సంస్థలకు సబ్సిడీలను, రుణమాఫీలను చేస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు వత్తాసు పలుకుతుందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరిస్తూ కార్పొరేట్ సంస్థలకు దారా దత్తం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా సంక్షేమ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అందరూ ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు హనుమంతు, అరుణ్ కుమార్, ప్రసాద్, సాంబశివుడు, గణేష్, రాజన్న, సామెల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తాగిన మైకంలో మతిభ్రమించి ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు...

**- రైస్ మిల్లర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకే ..సివిల్ సప్లై డిఎం మిర్యాలగూడ నుండి వనపర్తికి బదిలీ పై వచ్చారు..**
**- ఇందులో ఎమ్మెల్యే ప్రమేయం ఏమాత్రం లేదు..**
**- అక్రమ దందాలు.. వసూళ్లు మాజీ మంత్రి..ఆయన అనుచరులకే చెల్లుబాటు..**
**- తప్పుడు ఆరోపణలు చేస్తే నాలుక చీరేస్తాం..**
**- విలేకరుల సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నేతలు...**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** బీ ఆర్ ఎస్ నాయకులు తప్ప తాగి, మతిభ్రమించి ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు ఆదివారం ఖిల్లా గణపురం మండలం సోలిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ... శనివారం బీ ఆర్ ఎస్ నేతలు ఖిల్లా గణపురం లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు చేసిన ఆరోపణలన్నీ అవస్తవాలేనని వారు అన్నారు సివిల్ సప్లై డిఎం ట్రాన్స్ఫర్ కి ఎమ్మెల్యే ఎలాంటి సంబంధం లేదని వనపర్తి లో సివిల్ సప్లై డి ఎం పోస్టు ఖాళీగా ఉండటంతో డి ఎం ఇర్ఫాన్ ను మిర్యాలగూడ నుంచి వనపర్తికి తీసుకురావాలని జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులందరం కలిసి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి విజ్ఞప్తి చేయడం జరిగిందనీ.జిల్లా రైస్ మిల్లర్స్ విజ్ఞప్తి మేరకు మాత్రమే ఎమ్మెల్యే డిఎం ఇర్ఫాన్ ని మిర్యాలగూడ నుండి వనపర్తికి బదిలీ చేయించడం జరిగిందనీ వారు పేర్కొన్నారు.. అంతేకానీ అందులో ఎమ్మెల్యే వాట ఉంది, పాఠం ఉంది అని మతిభ్రమించిన బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతున్నారనీ. వాళ్ల ఆరోపణాలన్ని కూడా అవస్తవాలని వారు ఖండించారు. ఇలాంటి తప్పుడు పత్రిక సమావేశాలతో వనపర్తి లో ఉన్న మంచి వాతావరణాన్ని కలుషితం చేస్తు డైవర్ట్ పాలి ట్రిక్స్ చేయవద్దని వారు బీ ఆర్ ఎస్ నాయకులను హెచ్చరించారు.. ధాన్యాన్ని పండించిన రైతులకు మిల్లర్లకు మంచి అనుబంధం ఉండాలని ఆ అనుబంధాన్ని బీ ఆర్ ఎస్ నాయకులు కలుషితం చేస్తున్నారనీ నియోజకవర్గ ప్రజలు బీ ఆర్ ఎస్ నాయకుల అసత్య ఆరోపణలు నమ్మొద్దని తీవ్రంగా ఖండిస్తున్నామని అధికారులతో డబ్బులు తీసుకోవడం, ట్రాన్స్ఫర్ అయిన వారితో డబ్బులు తీసుకోవడం, పోలీస్ ఇన్స్పెక్టర్ల ట్రాన్స్ఫర్ చేయించడం. మద్యం మత్తులో డబ్బులు తీసుకోవడం, పదోన్నతికి డబ్బులు తీసుకోవడం ఇవన్నీ దుకాణాలు పెట్టింది మాజీ మంత్రి నిరంజన్ రెడ్డే నని వారి చెంచాలు అనుచరులనీ.. అంతేకానీ అలాంటి బుద్ధి మెఘారెడ్డికి లేదనీ అది మేఘారెడ్డి నైజం కాదని వనపర్తి ప్రజలు కూడా ఈ తప్పుడు వ్యక్తుల మాటలను నమ్మవద్దు, తప్పుడు ఆరోపణలు చేసిన వారిని వదిలిపెట్టమని మరోసారి ఇలాంటి ఆరోపణలు చేస్తే నాలుక చీరేస్తామని వారు హెచ్చరించారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం అపిరెడ్డిపల్లి లో దీపావళి సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా శనివారం గ్రామస్తులు భక్తులు జల్ది బిందె ఊరేగింపు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. జల్దీ బిందేతో పవిత్ర జలాలు తీసుకువచ్చి స్వామి వారి కి అభిషేకం నిర్వహించి ఆకుల సేవ నిర్వహించారు.సాయంత్రం స్వామి వారి పల్లకి సేవ నిర్వహించారు.ఈ వేడుకల్లో మహిళలు హారతులతో పెద్దఎత్తున పాల్గొన్నారు.ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## 9వ వారం జెకె ట్రస్ట్"ఉచిత భోజన" కార్యక్రమము




**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నవాబుపేట్ గ్రామానికి చెందిన జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం మండల కేంద్రానికి సంతకు(అంగడి) వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజల కొరకు ఉచిత భోజన కార్యక్రమం గత 9వారాలుగా కొనసాగుతుంది.నిన్న ఆదివారం దీపావళి పండుగ సందర్భంగా లడ్డు భోజనం అందించారు.ఈ కార్యక్రమంలో జెకె ట్రస్ట్ చైర్మన్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ మండల ఎఎంసి చైర్మన్ వి నరసింహ చారి,జెకె ట్రస్ట్ డైరెక్టర్స్ ,నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రఘువీర్ శర్మ,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుట్టి ఆంజనేయులు,మండల కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు తీగలపల్లి ఆశన్న ,జోగుచందు,దేవరకొండ రఘు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన శరత్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మనాపురం మండలం కొన్నూరు గ్రామంలో వడ్డే తిమ్మన్న, వంగూరు నాగరాజ్ యాదవ్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎంపిటిసి శరత్ రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సతీష్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, నాగన్న, మధు రెడ్డి, బాలన్న, బాలకొండన్న, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## యన్మన్ గండ్లలో "1986-87"పూర్వ విద్యార్థుల సమ్మేళనం.



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1986-87విద్యా సంవత్సరంలో10వ తరగతి పూర్తి చేసుకున్న స్నేహితుల సమ్మేళనం, జర్కిజనార్ధన్, శాంతయ్య, నిరంజన్, యాదయ్య ఆధ్వర్యంలో జరిగింది.ఆనాటి ఉపాధ్యాయులు,ఖాజామైనుద్దీన్, నారాయణ,ఉస్మాన్ అలీఖాన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు 80 మంది తరగతి స్నేహితులకు గాను 50 మంది హాజరు కాగా, సుధాకర్ అనే మిత్రుడు పాఠశాలకు సరస్వతి దేవి విగ్రహాన్ని బహుకరిస్తానని అన్నారు.ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకొని, స్నేహితులంతా మురిసిపోయారు, ఈ కార్యక్రమంలో అనురాధ, మంగమ్మ, అరుణ, లక్ష్మీనరసింహారెడ్డి, శివకుమార్, నరేందర్ తాజుద్దీన్, బాలకృష్ణారెడ్డి, తోటి మిత్రులు పాల్గొన్నారు.

## తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ టెస్ట్ అవార్డుల ప్రధానం



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలంలోని గోవిందా హల్లి గ్రామంలో తై క్వాండో మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ తై క్వాండో బెల్ట్ టెస్ట్ కు కొత్తకోట, పాలెం, గోవిందా హల్లి గ్రామాల నుండి 50 మంది విద్యార్థులు బెల్ట్ టెస్ట్ ప్రోగ్రాంలో పాల్గొనడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, వార్డ్ మెంబర్స్ రాములు, చందు, శాంతయ్య రమేష్,పాల్గొన్నారు. విద్యార్థులను చక్కటి ప్రతిభతో క్రమశిక్షణతో తీర్చిదిద్దిన కోచ్ రవి, పరశురాములను గ్రామస్తులు అభినందించారు. సీనియర్ మాస్టర్ పెంటన్న యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రోత్సాహం ఉండాలి. ఎందుకంటే వాళ్ల మెదడు చురుకుగా ఉండి మంచి అలవాట్లతో చదువుపై శ్రద్ధ పెరుగుతుంది . విద్యార్థులు చిన్నతనం నుంచే క్రీడల్లో రాణిస్తే చెడు అలవాట్లవైపు ఆలోచించరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా తై క్వాండో అధ్యక్షులు నరేష్ నాయుడు, నరేందర్ సాగర్, శ్రీనివాస్ యాదవ్, రమేష్ రెడ్డి, సంతోష్, గౌతమ్, శివయ్య, అంజి,రాము తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో ప్రారంభమైన నిత్య అన్నదానం





**కొత్తకోట మేజర్ న్యూస్ :** అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతీయేడాది కార్తీకమాసం అయ్యప్ప దీక్షదారులకు ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమం ఈ రోజు కొత్తకోట పట్టణం లోని భూతనాథ అయ్యప్ప అన్నదాన క్షేత్రంలో అయ్యప్ప సేవాసమితి వ్యవస్థాపకులు శీ గోపాలకృష్ణ గురుస్వామి పూజాకార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ యొక్క అన్నదాన కార్యక్రమం నేటి నుండి జనవరి 14వ తెదీ వరకు కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో పట్టణం లోని అయ్యప్ప దీక్షాదారులతో పాటు ఉత్తర తెలంగాణ ప్రాంతం నుండి శబరిమల యాత్రగా వెళ్లే పాదయాత్ర స్వాములకు , వాహనములలో వెళ్లే యాత్రికులకు తిరుగు ప్రయాణంలో స్వస్థలాలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రతీరోజు దాదాపు 300 నుండి 500 మంది అయ్యప్పలకు అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందని భక్తులు అందరూ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు శ్రీ ధూపం నాగరాజు మాట్లాడుతూ గత పదకొండేళ్ళుగా అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నామని ఎనిమిదేళ్లు పట్టణం లోని మార్కండేయ ఆలయంలో పూర్తిచేసుకోవడం జరిగిందని యాత్రికుల సౌకర్యార్థం జాతీయ రాహదారికి అనుకుని ఉన్న స్థలంలో ఆలయం ఏర్పాటు చేయాలనీ సంకల్పించి అక్కడే అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కార్తీక మాసం లో ఆలయ నిర్మాణ పనులను సైతం ప్రారంభిస్తామని తెలిపారు. ఆలయ నిర్మాణం కొరకు వనపర్తి గురు స్వామి దన్నాడ వెంకటేష్ రూ' 1,50,000 విరాళం చెక్కును ఇచ్చారు. అన్నదాన ప్రారంభోత్సవ కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి ప్రధాన అర్చకులు నాటరాజ్ తో పాటు కమిటీ సభ్యులు బలిజ లింగేశ్వర్, పొగాకు అనీల్ కుమార్, విశ్వనాథం గంగాధర్, సత్యం సాగర్, గుంత కళ్యాణ్, వేముల సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రవి కుమార్ రెడ్డి, కవీంధర్ రెడ్డి, ఉమా మహేశ్వర రెడ్డి, ఆకుల శ్రీనివాసులు, లక్ష్మీ నారాయణ, వారణాసి సతీష్ కుమార్, భీమ కిషోర్, భీమ చంద్రాకాంత్, బాదం వెంకటేష్, బాలస్వామి (కిరాణం) తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఆర్మీ జవాన్ కు ఘన స్వాగతం

- సైనికుడి కుటుంబానికి గణ సన్మానం..
- గ్రామస్తుల స్వాగతం మరిచిపోలేనిది
- రిటైర్డ్ ఆర్మీ జవాన్ ఆంజనేయులు




**పెద్దమందడి మేజర్ న్యూస్ :** దేశ రక్షణ కోసం భారత సైన్యంలో ఆర్మీ జవాన్ గా 30 ఏళ్ల పాటు సేవలందించి పదవి విరమణ పొందిన ఆంజనేయులుకు వెల్టూరు గ్రామస్తులు, యువకులు ఘనస్వాగతం పలికారు. తన కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు, స్నేహితులు, గ్రామస్తులు కలిసికట్టుగా ఆర్మీ జవాను ను స్వాగతించారు. డప్పు వాయిదాలు, జాతీయ జెండా ప్రదర్శనతో పాటు ఆటపాటలతో సంతోషంగా స్వాగతం పలికారు. గ్రామ యువకులు ఏర్పాటుచేసిన పదవి విరమణ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ ఆంజనేయులు మాట్లాడుతూ... పేదరికంలో ఉన్న కష్టపడి చదువుకొని సాధించాలనే తపనతో భారత సైన్యంలో సేవలందించాలనే లక్ష్యంతో సైన్యంలో చేరడం జరిగిందని తెలిపారు .దేశ రక్షణ కోసం ఎలాంటి ప్రతికూల వాతావరణంలోనైనా దేశం కోసం పనిచేసే త్యాగశీలులు ఆర్మీ జవాన్లని, కుటుంబానికి దూరంగా ఉంటూ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజల కోసం పనిచేసినందుకు గర్వంగా ఉందని అన్నారు. యువకులు చెడు తెరుగులు తిరగకుండా దేశం కోసం తమవంతుగా కృషి చేయాలని కోరారు. పదవి విరమణ పొందిన నాకు గ్రామంలోని యువకులు, స్నేహితులు, బంధుమిత్రులు గ్రామస్తులు కలిసికట్టుగా నాకు ఘన స్వాగతం పలకడం సంతోషంగా ఉందని, జీవితంలో గ్రామస్తుల స్వాగతం మరిచిపోలేనిదని సంతోషం వ్యక్తం చేశారు. పదవి విరమణ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిఎస్ మహేష్ మాట్లాడుతూ... వెల్టూరు గ్రామం నుండి భారత సైన్యంలో 30 ఏళ్ల పాటు సేవలందించడం గర్వంగా ఉందని పదవి విరమణ పొందిన ఆంజనేయులు గారికి అభినందనలు తెలిపారు. రిటైర్డ్ ఆర్మీ జవాన్ ఆంజనేయులు గారిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు దండు అశోక్ (చిట్టి), నరేష్, శివానంద, వడ్డే శేఖర్, శ్రీనివాస్,రమేష్ అన్నల, సుంకరి రాజశేఖర్, శ్రీనివాస్, రమేష్ (ఆర్ఎస్ఎస్) బిజెపి రమేష్, ఆంజనేయులు తోటి స్నేహితులు శివాజీ, నరసింహులు వెంకటేష్,బల సరస్వతి, లక్ష్మి,(టీచర్) శోభన్ బాబు, రవి, శ్రీనివాస్ రెడ్డి, సభాధ్యక్షులు డిఎస్ మహేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వివేకానంద, దిండు చంద్రశేఖర్, రామచంద్రయ్య, బాలరాజు, సాకలి యాదయ్య, రమేష్ సాగర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సి సి కెమెరా ఏర్పాటు కోసం టీవీ వితరణ



**రేవల్లి మేజర్ న్యూస్ :** గ్రామాలలో అభివృద్ధి, రక్షణ చర్యలలో భాగంగా నాగపూర్ గ్రామంలో గ్రామస్తులు, పోలీస్ లు కలిసి ఏర్పాటు చేస్తున్న సి సి కెమెరాల కోసం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కీ శే ఏముల సాయిబాబు గౌడ్ స్మరకార్థం వారి కుటుంబ సభ్యుడు కొండల్ గౌడ్, 40 ఇంచ్ ల ఎల్ ఇ డి టీవీ ఆదివారం పోలీస్ ఎస్ ఐ రాము కు అందజేయడం జరిగింది.ఎస్ ఐ రాము మాట్లాడుతూ సి సి కెమెరా ల ఏర్పాటు వల్ల గ్రామాలలో రక్షణ చర్యలు అనువుగా ఉంటుంది. ఎవరైనా ఆగంతకులు, కొత్తవ్యక్తులు వచ్చినా గుర్తుపట్టడానికి సులువుగా ఉంటుంది. దోపిడీ, దొంగతనాలు చేసే అవకాశాలు తగ్గుతాయాన్ని అన్నారు. టీవీ ధాత కొండల్ గౌడ్ మాట్లాడుతూ గతంలో గ్రామ సర్పంచ్ గా పనిచేసిన తమ అన్నా సాయిబాబు గౌడ్ గ్రామాభివృద్ధి ఎంతో కృషి చేసాడని. అయన స్మరకార్థం గ్రామానికి అభివృద్ధి కీ, గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సి సి కెమెరా గ్రామస్తులు, పోలీస్ వారి సూచనల మేరకు టీవీ తమవంతు సహాయంగా అందజేస్తున్నాం అని చెప్పారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ సి సి కెమెరా ఏర్పట్ల కోసం గ్రామస్తులు అందరు కలిసి సుమారు 2 లక్షల రూపాయలు చందాలు వసూలు చేసి ఇప్పటి గ్రామంలో ప్రధాన రహదారి వెంట ముఖ్య కూడలిలో 8 కెమెరా లు ఏర్పాటు చేసి వాటిని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పొందుపరచిన కంట్రోల్ రూమ్ కీ అనుసంధానం చేయడం జరిగింది. ఇంకా గ్రామంలో వివిధ ప్రాంతాల్లో 8 కెమెరా లు ఏర్పాటు కోసం పనులు జరుగుతున్నాయి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి మండలం సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్, నాగం ప్రతాప్ రెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, బి శ్రీనివాస్ రెడ్డి,యాలాల చందు,పరుశరాములు, రాజా, శ్యాంసుందర్ చారి, చంద్రయ్య, వెంకటయ్య, హెడ్ కానిస్టేబుల్ జగదీశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## పంజాబ్ బయలుదేరిన పి యు తైక్వాండో పురుషుల జట్టు




**మహబూబ్నగర్ పి యు క్రీడలు మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయ పురుషుల తైక్వాండో జట్టు ఆల్ ఇండియా లెవెల్లో పాల్గొనడానికి ఆదివారం పంజాబ్ కు బయలుదేరింది .ఈ పోటీలు పంజాబ్లో నవంబర్ ఐదు నుండి తొమ్మిది వరకు నిర్వహిస్తారు. గురునానక్ దేవ్ యూనివర్సిటీ ,అమృత సర్ లో నిర్వహించే ఆల్ ఇండియా పోటీలలో పాల్గొంటుందని పి యు పి డి డాక్టర్ వై శ్రీనివాసులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు . డాక్టర్ అంకం భాస్కర్ జాయింట్ డైరెక్టర్ పాలమూరు యూనివర్సిటీ ఎంపికలో పాల్గొని క్రీడాకారులకు ట్రాక్ షూట్, టీం యూనిఫామ్ అందించారు. క్రీడలలో మంచి నైపుణ్యతను ప్రదర్శించి విజయం వైపు పాలమూరు యూనివర్సిటీ నిలపాలని కోరారు .ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పీడీ డాక్టర్ వై శ్రీనివాసులు, డాక్టర్ ఆంజనేయులు, కాలేజీ ఆఫ్ ఎద్యుకేషన్ ,నరేష్ ,మన్యం ,శారద పాల్గొన్నారు. ఈనెల 6న హాకీ పురుషుల జట్టు 7న ఆర్చరీ స్త్రీ, పురుషుల జట్లు, 8న ఖో -ఖో స్త్రీ, పురుషుల జట్ల ఎంపికలు నిర్వహిస్తామని తెలిపారు. క్రీడాకారులు ప్రతి కాలేజీ నుండి తప్పనిసరిగా పాల్గొనాలని పి యు పి డి డాక్టర్ వై శ్రీనివాసులు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన మాజీ మంత్రి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ యువ నాయకుడు శ్రావణ్ కుమార్ ను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించారు టిఆర్ఎస్ నాయకుడు శ్రవణ్ కుమార్ కుమారుడు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయనను పరామర్శించి ఓదార్చారు ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు బి బాలరాజు మన్య నాయక్ మాజీ సర్పంచ్ వెంకటస్వామి తదితరులున్నారు.

## జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయుల సమస్యల ధర్నాను విజయవంతం చేయండి



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల కు ఇవ్వవలసిన డి.ఏ ,పి.ఆర్.సి లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి రవీందర్, రాకేష్ ,డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఛలో నారాయణపేట సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈనెల 5న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు నారాయణపేట జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాను చేపడుతున్నట్లు వారు తెలిపారు. పెండింగ్ లో ఉన్న డి.ఏ , పి.ఆర్.సి ని వెంటనే అమలు చేయాలని సి.పి.యస్ ని రద్దు చేసి ఓ.పి.యస్ ని పునరుద్ధరించాలని ,317 బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లతో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయ, ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు నాగార్జున,తపస్ మండల గౌరవ అధ్యక్షులు నర్సిరెడ్డి,సంఘ సభ్యులు నరసింహులు,రవీందర్ రెడ్డి ,వెంకట్ రాములు,రాజు, రామాంజనేయులు, జగదీష్ రవీందర్,అనిల్ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

## 5 న ఉపాధ్యాయుల సమస్యల సాధనకై ధర్నా- తపస్

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష లో భాగంగా నవంబర్ 5 న మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తపస్ జిల్లా శాఖ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది. పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలు , పిఆర్సి నివేదిక వెంటనే ప్రకటించి దానిని అమల్లోకి తీసుకురావాలని ధర్నా నిర్వహిస్తామన్నారు. పెండింగ్లో ఉన్న సరెండర్, మెడికల్, జిపిఎఫ్ మరియు టిఎస్జిఎల్ఐ డబ్బులు ఈ కుబేర్లో ఉన్న వాటిని వెంటనే విడుదల చేయాలని ప్రధాన డిమాండ్లతో ధర్నాకు పిలుపునిచ్చారు. 22న పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం, 28న జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేస్తామని జిల్లా తపస్ అధ్యక్షులు బి సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి జి బాబు నాయుడు తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్:** మాదాపురం మండలంలోని పొన్నూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కొల్లూరు గ్రామంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, సి డి సి చైర్మన్, చంద్రశేఖర్ రెడ్డి కలిసి ప్రారంభించారు.మార్కెట్ చైర్మన్ పల్లె పాగా ప్రశాంత్ మాట్లాడుతూలను సద్వినియోగం చేసుకోవాలి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే వారి ఖాతాలో డబ్బులు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి డైరెక్టర్ నాగరాజు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట్ నారాయణ, ప్రధాన కార్యదర్శి జగదీష్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి ,టీ సి నాగన్న, మాజీ సర్పంచ్ సుక్క జగన్ , మాజీ ఎంపిటిసి శరత్ రెడ్డి, నవీన్ రెడ్డి, రైతులు వాకిటి కృష్ణయ్య, శంకరయ్య నాగరాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో యాదవుల పురాతన కాలం నుంచి జరుపుకునే సదర్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం జారీ చేయడం పట్ల యాదవ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు పీరంపల్లి శ్రీనివాస్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం పీరంపల్లి అంజయ్య కాంప్లెక్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈసందర్భంగా యాదవ సంఘము నాయకులు మాట్లాడుతూ యాదవుల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిక్య శ్రద్ధ తీసుకోవడం అభినందనీయమని అన్నారు.కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డికి యాదవులు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలువుకున్నారు.నియోజకవర్గంలో కురుమ యాదవులు ముఖ్యమంత్రి వెంటే ఉన్నారని అన్నారు.రాష్ట్రంలో యాదవులకు నామినేట్ పదవులు ఇవ్వాలని ముఖ్యమంత్రిని కొరనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు పీరంపల్లి శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బొప్పలి వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గొల్ల నరసింహులు యాదవ్, గొర్రెల కాపరుల సంఘం మండల అధ్యక్షులు హనుమంతు యాదవ్, తాలూకా యాదవ సంఘం అధ్యక్షులు మన్నే బస్వరాజు యాదవ్, తాలూకా యాదవ సంఘం కార్యదర్శి యాదగిరి పటేల్ గొర్రెల కాపరుల సంఘం జిల్లా డైరెక్టర్ జింకల శ్రీనివాస్ యాదవ్ యాదవహక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులు చంద్రవంచ జింకల అంజి యాదవ్, రమేష్ యాదవ్, బల్ల మహిపాల్ యాదవ్, చెన్నారం వెంకటయ్య యాదవ్, మల్లప్ప యాదవ్, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఇంటర్ కళాశాల కరాటే టోర్నీలో కింగ్ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ

**- బంగారు పతకాలు సాధించిన ఉజేఫ్ షరీఫ్**

**- భూపాల్ లో జరిగే సౌత్ వెస్ట్ జోన్ పోటీలకు ఎంపిక**

**- రజత పతకం సాధించిన అర్ష్ జమీల్**



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 2న జరిగిన ఇంటర్ కళాశాల కరాటే టోర్నమెంట్ లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. ఈ టోర్నమెంట్ లో క్లబ్ విద్యార్థి మొహమ్మద్ ఉజేఫ్ షరీఫ్ కటా లో, వ్యక్తిగత కుమితే లో మెరుగైన ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించి భూపాల్లో జరిగే సౌత్ వెస్ట్ జోన్ యూనివర్సిటీ కరాటే టోర్నమెంట్ కు ఎంపికైనట్లు తెలిపారు.క్లబ్ కు చెందిన మరో విద్యార్థి అర్ష జమీల్ రెండో స్థానంలో నిలిచి రజత పతకం సాధించినట్లు తెలిపారు. విద్యార్థులకు లార్డ్స్ కళాశాల ఫిజికల్, స్పోర్ట్స్ డైరెక్టర్ హబీబ్ ఖాన్, ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కిషోర్ సింగ్ మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. పతకాలు సాధించిన విద్యార్థులను మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ, క్లబ్ సభ్యులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్ లో మరిన్ని పతకాలు సాధించాలి కోరారు.




## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ గా కంచిమి గోపాల్



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ గా కంచిమి గోపాల్ తో పాటు కో -ఆర్డినేటర్ గా కానుగడ్డ యాదయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ మంత్రి నరసింహయ్య జాతీయ మాలల ఐక్యవేదిక కార్యనిర్వక అధ్యక్షులు కంచిమి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆదివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన ఈ సమావేశంలో కో కన్వీనర్ గా కాడం రాఘవేందర్, గుంత లక్ష్మయ్య,ఎడ్ల కృష్ణయ్య, పత్తి గోపాల్,మహేష్ మాల, పట్నం బంగారు, డబ్బా రాములు, మనోహర్ గుడ్ల రాజశేఖర్ ఏను పోతుల గణేష్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సమావేశంలో కంచిమి గోపాల్ కానుగడ్డ యాదయ్య ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమకు బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని, ఎట్టి పరిస్థితిలో ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటామని, వచ్చేనెల హైదరాబాదులో జరగబోయే మాలల సభను విజయవంతం చేస్తామని తెలిపారు.

## విద్యుత్ వినియోగదారుల దినోత్సవం విజయవంతం

**- విద్యుత్ శాఖ ఎస్ ఈ పివి రమేష్**





**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు రెగ్యులేటర్ కమిషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు విద్యుత్తు వినియోగదారులు పాల్గొని తమ సమస్యలు ఫిర్యాదుల ద్వారా అందజేశారని విద్యుత్ శాఖ ఎస్ ఈ పివి రమేష్ తెలిపారు. మహబూబ్నగర్ సర్కిల్ పరిధిలో 8, జడ్చర్ల డివిజన్ 23, దేవరకద్ర, 3 రాజాపూర్లో 3 ఫిర్యాదులు అందాయని వెంటనే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యుత్తును ఆదా చేసేందుకు జిల్లాకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు తోడ్పాటు అందించాలని కోరారు. విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డి ఈ టెక్నికల్ నవీన్ కుమార్, ఎస్ ఏ ఓ వెంకటేశ్వర్లు, వెంకట శివరావు, బీచుపల్లి, అర్బన్ రూరల్ ఏడీలు సిబ్బంది పాల్గొన్నారు.

## మండలం లో బీజేపీ పార్టీ ఎదుగుదాలకు అందరూ కృషి చేయాలి.

**- బీజేపీ మండల అధ్యక్షుడు అజయ్ గౌడ్**



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండలం లో ఆదివారం భారతీయ జనతా పార్టీ మండల సమావేశం ను మండల అధ్యక్షుడు అజయ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా సభ్యత్వం నమోదు కార్యక్రమం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా జిల్లా అధ్యక్షుడు నారాయణ, రాష్ట్ర భాజపా కౌన్సిల్ మెంబర్, వనపర్తి అసెంబ్లీ సభ్యత్వ కోఆర్డినేటర్ మున్నూరు రవిందర్ రావడం జరిగింది , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కీ ప్రజల నుండి విశేష స్పందన వచ్చింది. సభ్యత్వ నమోదు కూడా భారీగా అయింది అని చెప్పారు.పార్టీ ముఖ్య నేతలు స్పరస్పర సహకారం తో మెలిగి రేవల్లి మండలం లో బీజేపీ పార్టీ ఎదుగుదాలకు కృషి చేయాలనీ అజయ్ గౌడ్ చెప్పారు. ఈ సమావేశం కు మండలం ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి,ఉప అధ్యక్షులు రాము, పరిపూర్ణాచారి,పరుశురాము, తిరుపతి, లింగము,ఇతర భాజపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుల గణనలో లంబాడిల మాతృభాష గోర్ బోలి అని వ్రాయాలి

● బీఎంపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు
పాత్లావత్ గట్యా నాయక్

దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 03): రాష్ట్ర ప్రభుత్వం రాష్టం లో ఈ నేల 6 నుండి కులగణన చేస్తుంది అందులో భాగంగా రాష్టం లో ఉన్న లంబాడి సోదరులు తండా లలో ప్రభుత్వ అధికారులు మన ఇంటికి వచ్చినప్పుడు మన క్యాస్ట్ దగ్గర ఎస్టీ లంబాడి అని చెప్పి వ్రాయించాలి మాతృభాష దగ్గర గోర్ బోలి అని వ్రాయించుకోవాలి అప్పుడే మన భాష ను రాజ్యాంగం లోని 8 వ షెడ్యూల్ లో చేర్చాలని దేశం లో గోర్ బంజారా సోదరులు అందరు కలసి పోరాటం చేస్తున్నాముఅన్నారు. మాతృభాష గోర్ బోలి అని కులగణనలో వ్రాస్తే గోర్ బోలి ని 8వ షెడ్యూల్ లో చేర్చడానికి సులువుగా అవుతుంది అని అన్నారు. తండా లలో కుల గణన చెయ్యడానికి వెళ్లే ప్రభుత్వ అధికారులు క్యాస్ట్ కాలం లో ఎస్టి




లంబాడి అని మాతృభాష గోర్ బోలి అని వ్రాసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, బీవీఎం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు అరుణ్ నాయక్ పాల్గొన్నారు.

# శుభ కార్యంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు




శుభ కార్యంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, నవంబరు 3 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలోని తుంకి మెట్ల గ్రామంలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బల్ల రాజుగౌడ్ సోదరుడు శ్రీనివాస్‌గౌడ్ కూతురు జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశం, మాజీ వైస్ ఎంపీపీ దేశ్యనాయక్, సీనియర్ నాయకులు మల్లి కార్జున్, గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సిములునాయుడు, వెంకటయ్య, అంజి తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# సంతోష భరితంగా కార్తీక వన భోజనాలు

ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి



కీసర,మేజర్ న్యూస్(నవంబర్,3):సంతోష భరితంగా ఆర్యవైశ్యులు కార్తీక వన భోజన కార్యక్రమం నిర్వహించారు.ఆర్యవైశ్య సంఘం ఆర్ ఎల్ నగర్ వారి ఆధ్వర్యంలో యంనం పేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి,గోదా సమేత రంగనాథ స్వామి దేవాలయం వద్ద కార్తీక వనభోజనాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి హాజరై మాట్లాడుతూ... ఆర్య వైశ్యులు సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక విలువ నివ్వడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మరియు కార్యదర్శులు కూడా పాల్గొని, ఈ కార్యక్రమాన్ని సంతో షభరితంగా నిర్వహించారు. సుమారు 300 మంది ఆర్యవైశ్య సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఉత్సాహభరితంగా ఈ వేడుకను జరుపుకున్నారు.



# దాతలు ఇచ్చిన సహకారం మరువలేనిది

● కీసర సిఐ వెంకటయ్య ● సిసి కెమెరాల మరమ్మత్తులకు రూ. లు 75 వేల చెక్కును అందజేసిన సాయి రామ్ పౌల్ట్రీ ఇండస్ట్రీస్




కీసర,మేజర్ న్యూస్ (నవంబర్,03):సీసీ కెమెరాల మరమ్మత్తుల నిమిత్తం దాతలు అందించిన సహకారం మరువ లేనిదని కీసర సిఐ వెంకటయ్య పేర్కొన్నారు. కీసర గ్రామానికి చెందిన నూకలగూడెం సత్తి రెడ్డి ,నూకలగూడెం చిన్నప్ రెడ్డి శ్రీ సాయి రామ్ పౌల్ట్రీ ఇండస్ట్రీస్ అండ్ ఎస్ ఎల్ ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ కీసరలో ఉన్న 95 కెమెరాల మరమ్మతు పనుల నిమిత్తం స్వచ్ఛందంగా 75 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ప్రజల భద్రత దృష్ట్యా మరి కొంత మంది సహకారం అవసరం ఉన్నందున తమ వంతు సహాయము గా దాతలు ముందుకు రాగలరని సీఐ వెంకటయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేష్ పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో యువత ఎదగాలి: చైర్మన్ చంద్రారెడ్డి




కీసర,మేజర్ న్యూస్ (నవంబరు, 03): స్వయం ఉపాధితో యువత ఎదగాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని సిదార్థ నగర్‌లో కొత్త ఓషియన్ టీ స్టాల్‌ను చంద్రా రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్,దమ్మాయి గూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామారావు, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట దేవస్థానంలో ఆన్లైన్ ద్వారా అభిషేకములు, ప్రత్యేక దర్శనం టికెట్లు...

చైర్మన్ నాగలింగం శర్మ

కీసర, నవంబర్ 03,కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో కార్తీక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారము, సోమవారము, కార్తీక పౌర్ణమి రోజున ఆన్లైన్ ద్వారా అభిషేకములు మరియు ప్రత్యేక దర్శనం టికెట్లు లభిస్తాయని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ తెలిపారు. హెచ్ టి టి పి ఎస్ ://కీసరగుట్ట.జిఓవి.ఇన్ తెలంగాణ ఈ వెబ్ సైట్ ద్వారా పొందవచ్చునని పేర్కొన్నారు.



# బంగారు మైసమ్మ ఆలయం వద్ద... నల్లా లీకేజీ సమస్యకు పరిష్కారం



కీసర,మేజర్ న్యూస్(నవంవర్,3):

కీసర బంగారం మైసమ్మ ఆలయం వద్ద నెలలుగా ఉన్న నల్లా లీకేజీ సమస్యపై ఆలయ చైర్మన్ తుడుం యాదగిరి, జనరల్ సెక్రెటరీ కుంటోల్ల సత్యనారాయణ దృష్టి పెట్టి, రిపేరు పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు తుడుం శ్రీనివాస్, మొరుగు మహేష్ కుమార్, మొరుగు నవీన్ కుమార్, సుమన్ బన్నీ, శీలం నర్సింగ్ రావు, పూంద్రు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 3): ఉరేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కొడంగల్‌లో జరిగింది. కొడంగల్ ఎస్సై జీవీ.సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు..కొడంగల్ పట్టణంలోని కలాల్ వాడికి చెందిన చాకలి పార్వతమ్మకు నలుగురు సంతానం. అందులో పెద్ద కుమారుడు ప్రసాద్ (43) మొదటి భార్య లలిత 13 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. 11 సంవత్సరాల క్రితం కర్నాటక రాష్ట్రం సేడం తాలూకా అడికే గ్రామానికి చెందిన సురేఖతో రెండో వివాహం చేసుకోగా సంవత్సరం క్రితం ఓ కుమారుడు జన్మించాడు.

కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య సురేఖ తల్లిగారి గ్రామం అడికేలో ఉంటుంది. ప్రసాద్ గత నెల 31న భార్యను చూసేందుకు అడికే గ్రామానికి వెళ్లి తిరిగి కొడంగల్‌కు వచ్చాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి జీవితంపై విరక్తి చెందిన ప్రసాద్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడాడ్డు. ఈ సంఘటనపై మృతుడి తల్లి పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# దోమ రైతువేదికలో ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు సమగ్ర కుటుంబ శిక్షణ

● దోమ ఎంపీడీఓ మహేశ్ బాబు



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 03): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల (సమగ్ర కుటుంబ) సర్వే పై దోమ మండల కేంద్రంలోని రైతు వేదికలో నేడు ఎంపీడీఓ మహేశ్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మధ్యాహ్నము 2 గంటలకు ఏర్పాటు చేస్తున్నామని, మండలంలోని 94 మంది ఎన్యూమరేటర్లు, 9 మంది సూపర్వైజర్లు, రిజర్వ్ ఎన్యూమరేటర్లు 10 మంది, ఇద్దరు రిజర్వ్ సూపర్వైజర్లు సకాలంలో హాజరు కావలి అన్నారు. శిక్షణలో భాగంగా ఇంటింటి సర్వేను ఏ విధంగా చేయాలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సర్వేను పకడ్బందీగా చేసేలా ప్రతి ఎన్యూమరేటర్, సూపర్వైజర్ కు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

# సర్పంపల్లి ప్రాజెక్టులో వ్యక్తి మృతి



మృతి చెందిన వ్యక్తి.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 03): వికారాబాద్ జిల్లా గొట్టిముక్ల పరిధిలో ఉన్న సర్పంపల్లి ప్రాజెక్టులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బొంరాస్ పేట మండలం మద్దుల పల్లి తండాకు చెందిన నలుగురు వ్యక్తులు చేపల వేట కోసం సర్పంపల్లి ప్రాజెక్టుకు వచ్చారు. వారు చేపలు పట్టేందుకు చెరువు తూమ్ లోకి వరసగా ఒక్కొక్కరు వెళ్ళారు. ఐతే తూం నుంచి నీరు అధికంగా వస్తుంది. తూమ్ లోపలికి వెళ్ళిన 3 మళ్ళీ రిటర్న్ రాగ ఒక్కరూ మాత్రం రాలేదని స్థానికులు తెలిపారు. తూమ్‌లో చిక్కుకొని రెడ్యా నాయక్ మృతి చెందినట్లు తెలిపారు.

## పాఠశాల అభివృద్ధికి పూర్వపు విద్యార్థి మల్లేష్ చేయూత



**లింగాల, మేజర్ న్యూస్:** బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు చదువుకునే బడిలో మౌలిక సదుపాయాల ను కల్పించి ప్రభుత్వ పాఠశాల ల బలోపేతానికి కృషి చేస్తూ విద్యాభివృద్ధికి దెవసోత్ మల్లేష్ చేయూత అందించడం ఆదర్శనీయం. జినుగుపల్లి తాండకు చెందిన నాగమ్మ వెంకటయ్య దంపతుల కుమారుడైన దేవసత్ మల్లేష్ తాను చిన్న తనములో చదువుకున్న ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి కేంద్రాలకు 40 వేల రూపాయల వ్యయంతో గేటు దిమ్మెలు, ర్యాంపు ఏర్పాటు చేసి ఇనుప గేటును పెట్టించాడు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పుట్టిన గడ్డపై మమకారంతో పేదవిద్యార్థులు చదువులో రాణించాలనే ఉద్దేశంతో విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటునందిస్తూ తన తల్లి తండ్రులైన అంగన్వాడి ఆయగా పనిచేసిన నాగమ్మ, వెంకటయ్య జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలను మల్లేష్ చేపట్టడం స్ఫూర్తి దాయకమన్నారు.ఇటీవల బదిలీ అయినా ప్రధానోపాధ్యాయురాలు అపర్ణ ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం ఎన్నో అవకాశాలు వస్తున్నాయని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని హెచ్ యం అపర్ణ ఆకాంక్షించారు. అనంతరం దాత మల్లేష్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కౌసల్య,మండల మహిళల సమాఖ్య కంప్యూటర్ ఆపరేటర్ రవి, రాంబాబు, మమత,శంకర్ రాథోడ్,ఆంజనేయులు,అంజి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గొంతులో గుడ్డు ఇరుక్కుని వ్యక్తి మృతి
## లింగాలలో విషాదం.. ప్రాణం తీసిన గుడ్డు



**లింగాల,మేజర్ న్యూస్:** భూమ్మీద నూకలు ఉంటే నూతిలో పడ్డ బతికి బట్ట కడతారని అంటుంటారు. గ్రహచారం బాగా లేకపోతే మంచినీళ్లు కూడా గొంతులో అడ్డుపడి ప్రాణాలు పోతాయంటారు. ఇదే విధంగా ఉడకపెట్టిన గుడ్డు వ్యక్తి ప్రాణాలను తీసింది. తనకు ఇష్టమైన గుడ్డు తింటూ అతడు మృత్యువు లోకి చేరుకున్నాడు.ఈ విషాద ఘటన లింగాలలో ఆదివారం చోటుచేసుకుంది.బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డెమాన్ గ్రామానికి చెందిన తిరుపతయ్య (60) లింగాల లోని బంధువుల ఇంటికి వచ్చాడు. బందువులు ఎంత బ్రతిమిలాడిన భోజనం చెయకుండా అప్పాయిపల్లికి వెలుతున్నట్లు చెప్పి బయలుదేరాడు.అప్పాయి పల్లి వెల్లడానికై లింగాల ప్రధాన రహదారి కమాన్ వద్ద కూర్చొని ఆకలి తీర్చుకునేందుకు ఉడక పెట్టిన గుడ్డు తిందామను కుంటే అదే అతడి ప్రాణాలు తీస్తుందని ఊహించలేక పోయాడు. అతను ఉడకపెట్టిన గుడ్లను తింటుండగా గొంతులో గుడ్డు ఇరుక్కుంది. దీంతో ఆ గుడ్డును కక్కలేక మింగలేక తీవ్ర ఇబ్బంది పడ్డాడు. గొంతులో గుడ్డు ఇరుక్కుని శ్వాస ఆడకపోవడంతో సంతకు వచ్చిన వారు చూస్తుండగానే ప్రాణాలు కోల్పోయాడు. సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి పంచనామ నిర్వహించి వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



**లింగాల,మేజర్ న్యూస్:** సతీ వియోగంతో బాధపడుతున్న మండల పరిధిలోని క్యాంపు రాయవరం మాజీ సర్పంచ్ శేషయ్యను ఆయన స్వగృహంలో ఆదివారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పరామర్శించారు. మాజీ సర్పంచ్ శేషయ్య సతీమణి చిట్టెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం నిర్వహించిన దశదినకర్మలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొని మృతురాలు చిట్టెమ్మ చిత్ర పటానికి పుష్పాంజలితో శ్రాద్ధాంజలి ఘటించారు.ఆయన వెంట సింగిల్ విండో అధ్యక్షులు హన్మంత్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కె టి తిరుపతయ్య, ఎల్లేష్, సురాపూర్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు...**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పటికీ కార్మికుల కష్టాలు మారలేదని నెలల తరబడి వేతనాలు బకాయిలు ఉంటున్నాయన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో నాలుగు నెలలుగా కార్మికులకు జీతాలు రాలేదన్నారు, గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు ఏ ప్రభుత్వం వచ్చినా అమలు చేయడం లేదన్నారు, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల శ్రమను గుర్తించి వారికి కనీస వేతనాలు అమలు చేయాలన్నారు, సంవత్సరానికి రెండు జతలు బట్టలు సబ్బులు, నూనెలు, గ్లౌజులు, మాస్కులు, ఇవ్వాలన్నారు. ఈనెల 6వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు ధర్నాలు జరుగుతాయన్నారు, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం ప్రభుత్వం ఇచ్చిన ఐడెంటిటీ కార్డులను కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మహేష్, శంకర్, ఉపాధ్యక్షులు అర్జున్, లక్ష్మమ్మ, కృష్ణమ్మ, మంజుల ,బాలమ్మ, శ్రీనివాసులు, పరశురాములు, కృష్ణయ్య, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సమాచార హక్కు రక్షణ చట్టం 2008 4వ,రాష్ట్ర మహాసభలు....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఎస్ఎన్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా సమాచార హక్కు రక్షణ చట్టం 2008 4వ,రాష్ట్ర మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గద్దే శ్యాం ప్రసాద్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందమళ్ళ సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భోజరాజు ప్రశాంత్ లు మహాసభలను ఉద్దేశించి మాట్లాడుతూ పారదర్శకత, అవినీతి రహిత సమాజమే ధ్యేయంగా, జవాబిదారితనాన్ని అధికారుల్లో పెంపొందించే విధంగా ఆర్టిఐ కార్యకర్తలు కృషి చేయాలన్నారు ,సమాచార హక్కు చట్టం యొక్క విధి విధానాలు గ్రామస్థాయి వరకు చేర్చి, ప్రతి ఒక్కరూ అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు, సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం లాంటిదని,ప్రజల చేతుల్లో పాశుపతాస్త్రం అని, విద్యా,వైద్యం ప్రజలందరికీ ఉచితంగా ఉండేలాగా కృషి చేయాలన్నారు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూమి కంటే సుమారుగా 20 లక్షల ఎకరాల భూమి ఎక్కువగా ఉన్నట్లు అధికారులు సృష్టించారన్నారు,అదే విధంగా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర అధ్యక్షురాలు హాజమ్మ మాట్లాడుతూ జోగిని వ్యవస్థ ను రద్దేయే వరకు మన కృషి చాలా గొప్పదన్నారు,మహిళలపై జరిగే అకృత్యాలను అడ్డుకోవాలని,చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని కోరారు, రాష్ట్ర లీగల్ అడ్వాజర్ హై కోర్ట్ అడ్వకెట్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి లేని దేశం డెన్మార్క్ ను ఆదర్శంగా తీసుకొని మన దేశాన్ని కూడ అవినీతి లేని దేశంగా మన దేశం ఉండేలాగా కృషి చేయాలన్నారు, ఒక ఆర్టీఐ కార్యకర్త వేసిన లెటర్ ఒక పార్టీని అధికారంలోకి రాకుండా చేసిందన్నారు,సమాచార హక్కు రక్షణ చట్టం 2005 యొక్క సమూహాన్ని పెంచుకొని సామాజిక కార్యాక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నెమ్మాది వెంకటేశ్వర్లు,రాష్ట్ర ట్రెజరీ బాబా, రాష్ట్ర మహిళా కన్వీనర్ సాత్విక రెడ్డి,మోగిలి శేఖర్, కిరణ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వాడే కర నరసింహులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు కరుణాకర్, రాష్ట్ర ఆర్గనైజర్ విద్యాసాగర్, రాష్ట్ర మీడియా కన్వీనర్ వెంకట రాథోడ్,సెక్రెటరీ రత్నాకర్ సెక్రటరీ రత్నాకర్, తదితరులు ఉన్నారు.

## స్వరూప్ పాలీ క్లినిక్ లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**- వందమంది పైగా టుడే ఈకో పరీక్షలు**

**- జనరల్ ఫిజీషియన్ డాక్టర్ స్వరూప్**





**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని స్వరూప్ పాలీ క్లినిక్ లో మలక్పేట యశోద హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందనట్లు స్వరూప్ పాలీ క్లినిక్ జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ పి స్వరూప్, విజయ్ ఫార్మసీ ప్రొప్రైటర్ ఫార్మసిస్ట్ విజయ వర్ధన్ రాజు తెలిపారు. సుగర్,బీపీతోపాటు, ఓపి సేవలు ఉచితంగా అందించామన్నారు. 150 మందికి గాను 100 మందికి పైగా 2డీ ఈ కో పరీక్ష పరీక్షలు ఉచితంగా చేశామన్నారు. హైదరాబాద్ మలక్పేట యశోద హాస్పిటల్ నుండి డాక్టర్ కమల్, ప్రతిభ, టుడే ఎకో టెక్నీషియన్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించామన్నారు. పని ఒత్తిడి, పౌష్టికాహార లోపం, కాలుష్య పూరిత వాతావరణం పెరుగుతున్న నేటి రోజుల్లో ఎక్కువమంది షుగర్,బిపి, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని అందరికీ అవగాహన కల్పించేందుకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించామన్నారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న రోగులకు, యశోద హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ ఆసుపత్రిలో ప్రతి నెల మొదటి ఆదివారం షుగర్ పేషెంట్లకు షుగర్ పరీక్షలు, ఓపి సేవలు ఉచితంగా అందజేస్తున్నామని ప్రజలు ప్రజలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వివరాలకు 6302268787 నెంబర్ ని సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ రామాంజనేయులు గౌడ్, మెడికల్ క్యాంపు ఇన్చార్జి శ్రీధర్,నిర్వాహకులు మల్లయ్య,సందీప్, సోనీ, అనూష, రాజేంద్ర పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి చిన్నారి బాలుడు మృతి



**వంగూరు మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి రెండు సంవత్సరాల బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం వంగూరు గేటు దగ్గర మల్లు అనంత రాములు కాలనీలో నివాసం ఉంటున్న సంధ్యా రమేష్ ల చిన్న కుమారుడు రెండు సంవత్సరాల సత్యదేవ్ ఇంటి ముందు ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు సంపులో పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు సంపులో నుండి తీసి 108 వాహనానికి సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది పైలట్ శ్రీశైలం ఈఎంటి వెంకటేష్ బాలుడిని చికిత్స నిమిత్తం కల్వకుర్తిలోని వెంకటరమణ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించగా అప్పటికే బాలుడు చనిపోయినట్లు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757